తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
21.01.2025 | పేజీలు : 08

# పకడ్బందీగా అర్హుల ఎంపిక



ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్

బోధన్, జనవరి 20 ( జనంసాక్షి ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శిం చారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత(రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.



## వాస్తవిక కథనాలతో ప్రజాభిమానం చురగొన్న 'జనంసాక్షి'

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు ● నేటి సమాజంలో వాటి పాత్ర చాలా కీలకమైనది

'జనంసాక్షి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాహశీల్దార్ ఖయ్యూం,ఎస్సై సుధీర్ రావు

రాయికల్(జనంసాక్షి):రాయికల్ పట్టణ కేంద్రంలో సోమవారం రాయికల్ తహసిల్దార్ ఎండి. ఖయ్యూం ఎస్సై సుధీర్ రావు ఆధ్వర్యంలో జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక జనం సాక్షి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ...నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వచ్ఛ చాలా ముఖ్యమని వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు స్వచ్ఛ ఉండాలని అన్నారు. తాహసిల్దార్ ఖయ్యూం.. మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక జనం సాక్షి ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు వాస్తు జనంసాక్షి పత్రిక ప్రజలకు చేరువఅవుతుందన్నారు. ప్రజలందరి ఆదరాబి ,మానాలతో పత్రిక రంగంలో నూతన ఒరవడితో అనదికాలంలోనే విశ్వసనియమైన

మిగతా 2లో..



## చిరుత సంచారం కలకలం..

గేదెపై దాడి చేసిన మృగం
భయాందోళనలో ప్రజలు..



**గంభీరావుపేట(జనంసాక్షి):**గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ శివారులో గేదపై దాడి చేసి నా ఘటన చోటుచేసుకుంది. దీనితో ఒక్కసారిగా ప్రజలు భయాందోళన లో ఉన్నారు. చిరుత పులి , ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి వచ్చి పంచనామా చేసి ముస్తఫా నగర్ గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కల్పనా దేవి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి ఫారెస్ట్ ఆఫీసర్ రమేష్ గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. గేదె బాధితుడు రాసమల్ల రాజు కు ప్రభుత్వం తరపున నష్టపరిహారం వచ్చేలా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు నాయకులు కృష్ణ కాంతి యాదవ్ ప్రసాదరావు రాజు గ్రామస్తులు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## 'లక్ష డప్పులు వేయి గొంతులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నాగరెడ్డిపేట(జనంసాక్షి):**లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమంలో మాదిగ యువకులు పాత్ర ఎక్కువగా ఉండేలా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుంటోల్ల యాదయ్య,నాయకులు కంతి పద్మారావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి,ఆత్మకూర్ బాబురావు మండల అధ్యక్షులు తొంట సాయిలు అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల సన్నహ కళా ప్రదర్శనను నిర్వహించారు.మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయము నుండి పెట్రోల్ పంపు మీదగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ పూలమాలలు వేసిఅంబేద్కర్కు నివాళులు అర్పించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులకు డప్పులకు

మిగతా 2లో..



## క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన సీపీ ఎం. శ్రీనివాస్



**గోదావరిఖని, జనంసాక్షి:**తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు రామగుండము పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో అనేది ముఖ్యమని, క్రీడల ద్వారా మీ శారీరక ధారుడ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరు పున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, పీజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత

జిల్లా మహిళ సాధికారత
కేంద్ర కోఆర్డినేటర్ దయాఅరుణ

వైటీంక్లయిన్ కాలని (పాలకుర్తి) జనవరి 20 (జనంసాక్షి) : మహిళ సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యతయని జిల్లా మహిళ సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. సోమవారం పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామంలోని వీవో సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

మిగతా 2లో..





## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి):సిరిసిల్లలోని సుందరయ్యనగర్ కు చెందిన నేత కార్మికుడు మేర్గు వెంకటయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం రోజున స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా50 కిలోల బియ్యం అందించారు.గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య,లింగంపెల్లి దేవయ్య,గోక లక్ష్మిరాజం కోడూరి మల్లేశం,బింగి శ్రీధర్,బొల్లి అంబదాస్, సుందరయ్యనగర్ శేఖర్ యూత్ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల మంజూరు

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ.**



ముత్తారం(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన కొంతకాలానికే అర్హులైన సభ్యులందరులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.కులాల సర్వే (కుల గణన )ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రాస్థాయిలో పరిశీనకు పంపారు. నిర్ణత ధ్రువీకరణ తరువాత అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అలాగే మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలన జరుగుతుందని. ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం ముత్తారం మండల పరిధిలోనీ గ్రామాలలో నిర్వహించే గ్రామసభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందాని.మండల ప్రజలందరూ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

## నటరాజ్ కు సుభాష్ చంద్రబోస్ జాతీయ ఐకాన్ అవార్డు:




రాయికల్(జనంసాక్షి) :అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారి అయిదవ వార్షిక మహోత్సవ సందర్భంగా హైదరా బాదులోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అల్లీపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ బోదనపు నటరాజ్ కు సుభాష్ చంద్రబోస్ జాతీయ ఐకాన్ అవార్డును మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఇరవైనాలుగు సంవత్సరాలుగా సామాజిక,ఉద్యమ,జానపదగేయ కళాకారుడిగా రాణిస్తున్న బోదనపు నటరాజ్ కు ఈ అవార్డును అందించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సరోజనమ్మ తెలిపారు.అవార్డు అందుకున్న నటరాజ్ ని పలువురు కళాకారులు,కళాభిమానులు అభినందించారు.

## సెస్ కార్యాలయంలో ప్రజావాణి..



గంభీరావుపేట (జనంసాక్షి): సోమవారం గంభీరావుపేట మండలంలోని, సెస్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. సెస్ చైర్మన్ నారాయణరావు మరియు ఏఈ రూసికా రఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి వలన ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే సోమవారం రోజు ప్రజావాణి ద్వారా సమస్య చెప్పుకోవచ్చునని, చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల హెల్పర్లు, లైన్మెన్లు, ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెల్లో లోకల్ లొల్లి



**ముస్తాబాద్(జనంసాక్షి):**పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ అన్ని రకాలుగా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా గుర్తులను సైతం ప్రకటించింది. బ్యాలెట్ ముద్రణకు జిల్లా స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి 50 శాతం బ్యాలెట్ పేపర్లు ముద్రించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఎన్నికల సామగ్రిని జిల్లా కేంద్రానికి తరలించే ప్రక్రియ ప్రారంభం కాగా.. తుది ఓటరు జాబితా సైతం ప్రకటించారు. బ్యాలెట్ బాక్సుల పరిశీలన పూర్తయింది. ఇక రిజర్వేషన్, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది.ఆశావహుల సందడి.సర్పంచ్ పదవికి పోటీ చేసే ఆలోచనలో ఉన్న ఆశావహులు ఇప్పటికే గ్రామాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. కొందరు రిజర్వేషన్, నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తుండగా.. మరికొందరు ఇప్పటి నుంచే ప్రచారం ప్రారంభిస్తే ఖర్చులకు తట్టుకోలేమని స్తబ్దుగా ఉన్నారు.ఎన్నికల గుర్తులివే.సర్పంచ్ అభ్యర్థులకు గులాబీ రంగు, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రం సిద్ధం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం కత్తెర, ఫుట్‌బాల్, బ్యాట్, బ్యాట్స్‌మెన్, స్టంప్స్, లేడీస్ పర్స్, టీవీ రిమోట్, టూత్ పేస్టు, పాన్, చెత్తడబ్బా, బెండకాయ, కొబ్బరిచెట్టు, వజ్రం, నల్లబోర్డు బకెట్, డోర్ హ్యాండిల్, చేతికర్ర, మంచం, బిస్కెట్, ఫ్లూట్, జల్లెడ, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, పడవ, చైన్, చెప్పులు, గాలి బుడగ వంటి గుర్తులు ప్రకటించారు. వార్డు సభ్యులకు పొయ్యి, స్టూల్, బీరువా, గ్యాస్ సిలిండర్, గౌను, ఈల, కుండ, గరాట, మూ కుడు, డిష్ యాంటీనా, ఐస్‌క్రీమ్, గాజుగ్లాస్, పోస్ట్‌డబ్బా, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీస్టిక్, కర్రబంతి, నైక్‌టై, విద్యుత్ స్తంభం, షటిల్ వంటి గుర్తులను విడుదల చేసింది.



## జానకంపేట్ పంచాయితీకి స్వర్గరథంను అందించిన మిద్దె సందీప్

ఎడపల్లి(జనంసాక్షి):ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో సోమవారం మిద్దె సందీప్ నానమ్మ తాతయ్యలు కీర్తిశేషులు మిద్దె గురమ్మ, మిద్దె లింగన్నల జ్ఞాపకార్థం తన సొంత డబ్బులతో అంతిమయాత్ర రథం ( స్వర్గ రథం )ను తయారు చేయించి గ్రామానికి విరాళంగా ఇచ్చారు. ఈ రథం యొక్క ఆవిష్కరణ కొరకు తనతో పాటు గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల పెద్దలు కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రేమ దాస్ కు అందజేశారు. ఈ రథం గ్రామంలో గల అన్ని కులాల గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడు తుందని జానకంపేట్ సహకార సంఘం చైర్మన్ మిద్దె నరేందర్ , కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ డా. సునీల్ కుమార్ చౌదరి, బర్దిపూర్ సహకార సంఘం చైర్మన్ రామకృష్ణ, జానకంపేట్ తాజా మాజీ సర్పంచ్ వెల్మల విజయ్ కుమార్, ఎంపీటీసీ మంద సంజీవ్, గ్రామ పెద్ద కాపు దారం పోతన్న , మాజీ సహకార సంఘం చైర్మన్ బండారి లక్ష్మణ్, తాళ్ళ విజయ్ కుమార్ గౌడ్, ఓర్సు పోతన్న , గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రేమ్ దాస్, లయన్స్ క్లబ్ గ్రామ అధ్యక్షులు ఎండీ జహీరుద్దీన్, మాజీ సర్పంచ్ బండారి దశరథ్, మాజీ ఎంపీటీసీ జక్కం బాల్ లింగం, గ్రామ పెద్దలు సొసైటీ డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు మరియు సభ్యులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ అన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

**యైటీంక్లయిన్ కాలని జనవరి 20 (జనంసాక్షి) :**

రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, షీటీం ఇంచార్జీ మల్లన్న ఆధ్వర్యంలో 8వ కాలనీలోని శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్, అన్‌లైన్ తదితర వాటిపై సోమవారం షీటీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీటీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీటీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షిటీం సభ్యుడు సురేష్, హెచ్ఎం సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి జాతర వేలం

ఎడపల్లి(జనంసాక్షి):దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర వేలంను సోమవారం ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కొబ్బరికాయలు, నవధాన్యములు అమ్ముకొను టకు జానకంపేట గ్రామానికి చెందిన రుక్మాయి గంగాధర్ 43వేల 500కు వేలంలో దక్కించుకున్నారు. లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు జానకంపేట గ్రామానికి చెందిన పిట్ల వినయ్ కుమార్ 40 వేల రూపాయలతో వేలంలో దక్కించుకున్నారు. అలాగే సైకిల్ స్టాండ్ కోసం నిర్వహించిన వేలంలో జానకంపేట గ్రామానికి చెందిన బోయిడి ఉపేంద్ర



7వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో దేవదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీరామ్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ ఆసది సుమన్, ఆలయ కార్య నిర్వహణ అధికారి గింజపల్లి వేణు, జానకంపేట గ్రామస్తులు సుంచనకోట రాధాకృష్ణ గౌడ్, తాళ్ల విజయకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవిక కథనాలతో ప్రజాభిమానం చురగొన్న 'జనంసాక్షి'

సమాచారాన్ని రాజకీయాలకు అతీతంగా వార్తలలో కానీ, ఎన్నికల సర్వేలలో గల్లి నుండి డిల్లీ వరకు ఎన్నికల ఫలితాలు అచ్చు గుద్దినట్లు పక్కా సమాచారం అందిస్తారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యల్ని వెలికితీసే పత్రిక అని, ఎవరి పంతన పాడకుండా నిజాలు నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తారని అన్నారు. పత్రికల్లో జనం సాక్షి పత్రిక ఒకటి తెలిపారు. జనం సాక్షి పత్రిక యాజమాన్యానికి ఇబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నవతెలంగాణ రిపోర్టర్ నాగిరెడ్డి రఘుపతి రెడ్డి,జనం సాక్షి రిపోర్టర్ ఉరుమడ్ల సంజీవ్, తెలంగాణవాణి రిపోర్టర్ ఎద్దండి జితేందర్ రెడ్డి, మెట్రో ఉదయం రిపోర్టర్ ఓరుగంటి భీమరాజం, స్నేహిత ఎక్స్ ప్రెస్ రిపోర్టర్ కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, తెలంగాణ కేసరి రిపోర్టర్ వాసం లింబాద్రి, లక్ష్మీ నరసయ్య, గెల్లే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమని, బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో' అనే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, మహిళల కోసం పని చేసే సఖి (181) సెంటర్ సేవలు, వివాహ నమోదు చట్టం, సోషల్ మీడియా అవగాహన, లింగ సమానత్వం, టోల్ ఫ్రీ నెంబర్స్, బ్యాంకింగ్ ఉపయోగాలు, ఆర్థిక అక్షరాస్యత అవగాహన, పథకాలు, ఉన్నత విద్య మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ అల్లం పూర్ణ చంద్ర రావు, ఎపీఓ కొమురయ్య వీఓఎ సీహెచ్. లావణ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### 'లక్ష డప్పులు వేయి గొంతులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దాసరి సాయిలు. ఎల్లమ్మలశ్రీను.మండల అధికార ప్రతినిధి లింగమ్మోళ్ల ఊషయ్య,రాజు పెంటయ్య, బాలుగళ్ల సంజీవులు.జగ్గని సంజీవులు,చిందు కళాకారుడు ప్రవీణ్ ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత ..



**గోదావరిఖని, జనంసాక్షి:** పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయం లో జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ ఆధ్యర్యంలో జిల్లా మహిళ సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమని గ్రామంలోని వివో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వంఅమలుచేస్తోందన్నారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, మహిళ ల కోసం పని చేసే సఖి (181) సెంటర్ సేవలు, వివాహ నమోదు చట్టం, సోషల్ మీడియా అవగాహన, లింగ సమానత్వం ,టోల్ ఫ్రీ నెంబర్స్, బ్యాంకింగ్ ఉపయోగాలు , ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు పథకాలు, ఉన్నత విద్య మొదలైన అంశాలను గురించి అవగాహన చేశారు.ఏం డి ఓ అల్లం పూర్ణ చంద్ర రావు, ఏ పీఓ- కొమురయ్య వి ఓ హెడ్ సి హెచ్. లావణ్య , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి) :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 న గణతంత్ర వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించుటకు అధికారులకు కేటాయించిన విధులను సకాలంలో ఏర్పాటుచేయాలని అన్నారు. స్టేజి, అలంకరణ, ముఖ్య అతిథి సందేశం, మైకు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహారం, రాష్ట్ర స్థాయిలో సి.ఎం.క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు సన్మానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడం,తదితర కార్యక్రమాలు ఆయా అధికారులచే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి) :** ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్లను భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి కేంద్రంగా నాలుగు రోజులపాటు జరగనున్నాయని వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పోలీట్ బ్యూరో సభ్యులు బృంద కారత్, బంగారం బివి రాఘువులు హాజరు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ,నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, నాయకులు ప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతుల అందజేత

**పెద్ద కొడప్గల్, జనవరి 20 (జనం సాక్షి):** మండలంలోని కాటేపల్లి గ్రామంలో "కాటేపల్లి ప్రీమియర్ లీగ్ "ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. 12 రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ లో వివిధ గ్రామాల నుండి 52 జట్టులు పాల్గొన్నాయి. ఈ పోటీలలో సంగోజీపేట్ గ్రామానికి చెందిన జట్టు మొదటి స్థానంలో నిలిచింది. వీరికి 22,222రూపాయలు ప్రైజ్ మనీ, కప్ ను నిర్వాహకులు అందజేశారు. అలాగే కాటేపల్లి గ్రామానికి చెందిన జట్టు 2వ స్థానంలో నిలిచింది. ద్వితీయ బహుమతిగా 11,111 రూపాయలు ప్రైజ్ మనీ, కప్ ను నిర్వాహకులు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా బర్ధావల్ కిషన్ ఎంపిక కావడంతో నిర్వాహకులు కప్ ను అందించి, అభినందించారు. ఈ టోర్నమెంట్ కు కాటేపల్లి గ్రామస్తులు పెద్ద యెత్తున సహకరించారు. 12 రోజుల పాటు ప్రతి జట్టుకు మల్లప్ప పటేల్ స్నాక్స్, పానుగంటి బస్వరాజ్ మినరల్ వాటర్, రామాగౌడ్ ఆటగాళ్లకు జర్సిలు ఇప్పించగా చివరి రోజు కొందరు దాతలు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు, క్రీడాకారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**నిజంసాగర్ జనవరి 20 (జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తుందని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మల్లూరు గ్రామానికి చెందిన పలువురికి ఆస్పత్రికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గొల్ల హనుమాన్లు, బింగి శేఖర్, నాగంపల్లి కృష్ణ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు..

## కొండాపురం గ్రామంలో యూత్ కమిటీ ఎన్నిక





**పాలకుర్తి (జనంసాక్షి) :** రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గ్రామ యూత్ అధ్యక్షుడు కన్నబోయిన రాజు, ఉపాధ్యక్షుడు కోల రాకేష్, జనరల్ సెక్రెటరీ పాక మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేంద్ర రావు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మేరా కళ్యాణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఖదీర్ మరియు ప్రధాన కార్యదర్శి రదరపు రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్, ముఖ్య నాయకులు నాయకులు మాదారపు అశోక్, రాసమాల సుధాకర్, కనుకుంట్ల అశోక్, నూనె సుమన్ ,పెదగొని సంతోష్, తరాల రాజు, అనబత్తుల ముఖేష్, అనబత్తుల నరేష్, కనుకుంట్ల సతీష్, చంద్ర కనుకుట్ల శ్రావణ్, చంద్ర కనుకుట్ల మధుకర్, కొండ సంతోష్, బొమ్మగాని రవి, ఆవిరిల్ల లింగన్న, అశోక్ తేరాల, రాజు, కన్నబోయిన రవి, కోల వెంకటేష్, కోల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

### ఇంటర్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లు

**గాంధారి (జనం సాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం విద్యార్థులకు సూచించారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైవేట్ తదితర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వచ్చే ఏడాది పదవ తరగతి పాసైన విద్యార్థుల అందరూ కలిసి ఇంటర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్లో ఆన్లైన్ అడ్మిషన్లు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తలు తీసుకుంటూ అడ్మిషన్లు పొందాలని, మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వము ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వెంట జూనియర్ కళాశాల లెక్చరర్లు ఎన్ లక్ష్మణ్, జట్టి విజయకుమార్, కే రమేష్, కే వెంకటస్వామి, గణేష్ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి) :** సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా ఆదేశాల మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ నిర్వహించబడుతుందనీ అన్నారు. ఈ వేడుకల ద్వారా, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళు లర్పించడంతో పాటు భారత రాజ్యాంగ విలువలు మరియు సూత్రాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించబడుతుందని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నామన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగం వర్తమానానికి మరియు భవిష్యత్తుకు మార్గదర్శి. నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే అని అన్నారని గుర్తు చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆది, సోమ వారాల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాలలు నిర్వహించామని జనవరి 26 వరకు కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగ గొప్పదనం గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయటానికి ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నరేందర్, నాయకులు నంది వేణు, రవీందర్, రాజు, రమేష్ రెడ్డి, శ్రీనివాస్, రాజగోపాల్, భాలమని, మల్లేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బడి బయట విద్యార్థినినీ బడిలో చేర్పించిన సిఆర్పి



**నాగిరెడ్డిపేట, జనవరి 20 (జనంసాక్షి) :** బడి మానివేసి ఇంటి దగ్గర ఉంటున్న విద్యార్థినిని గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించినట్లు మండల విద్యాశాఖ సిఆర్పి రాజయ్య తెలిపారు.రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మెల్లకుంట తండా గ్రామానికి చెందిన లాకావత్ శంకర్ కూతురు లకావత్ సంధ్య 8వ తరగతిలో బడి మానివేయగా అమ్మాయిని గుర్తించి సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతతో మాట్లాడి 8వ తరగతిలో చేర్పించినట్లు తెలిపారు. సిఆర్పి కృష్ణస్వామి,ఉపాధ్యాయులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారని కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల నివాసి జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఆరు గ్యారంటీల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని అర్హులకు అందజేసేందుకు అధికారులు క్షేత స్థాయి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అపోహ వద్దని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్దే లక్ష్యంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళుగా రేషన్ కార్డులు జారీ చేయక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి ప్రక్రియ మొదలు పెట్టడంతో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మొదటి జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురికావద్దని మళ్ళీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని, రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగనుందని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలి



**నాగిరెడ్డిపేట, జనవరి 20 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది.సమావేశానికి శ్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలని,సమాఖ్య ద్వారా రుణాలు సద్వినియోగం చేసుకోవాలని,రికవరీ 100% ఉండేలా చూడాలని తెలిపారు.శ్రీనిధి రికవరీ చేయడంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు బాధ్యత తీసుకోవాలని,శ్రీనిధి రుణాలు రెండు కోట్ల వరకు తీసుకోవచ్చునని తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని,మార్చు 31 వరకు రుణాల రికవరీ 100% ఉండాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంత, కోశాధికారి మునెమ్మ,ఏపిఎం జగదీష్ కుమార్ సిబ్బంది ఉన్నారు.



# గోపాల్‌పేట్ మాదిగ కులస్తుల స్మశాన వాటిక హద్దులు చూపించండి

**నాగిరెడ్డిపేట,జనవరి 20 (జనంసాక్షి)** మండలంలోని గోపాల్పేట్ గ్రామానికి చెందిన మాదిగ కులస్తుల స్మశాన వాటికకు దారిని చూపించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గోపాల్పేట్ మాదిగ కులస్తులు మాట్లాడుతూ గతంలో పెద్దలు కేటాయించిన స్మశాన వాటికను ఇరువైపులా ఉన్నవారు ఆక్రమిస్తున్నారని,మాదిగ కులస్తుల స్మశాన వాటికకు దారి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని,కావున స్మశాన వాటిక యొక్క హద్దులను చూపించాలని,ఉపాధి హామీ ద్వారా రోడ్డును వెయ్యాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో ప్రభాకర్ చారిలకు ప్రజావాణి ద్వారా వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ కులస్తులు ఆత్మకూరు బాబురావు,రాములు,గోపి పాల్గొన్నారు.



# మాల్తుమ్మెద ప్రభుత్వ ఉద్యానవ క్షేత్రంలో మంటలు

**నాగిరెడ్డిపేట్, జనవరి20 (జనంసాక్షి) :** మండల కేంద్రం సమీపంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ ఉద్యానవ క్షేత్రంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు అలుముకున్నాయి.ఉద్యానవ క్షేత్రంలో పనిచేస్తున్న పనిమనిషి ఎల్లారెడ్డి అగ్నిమాపక శాఖ సిబ్బందికి ఇంకా సమాచారం అందించడంతో,అగ్నిమాపక శాఖ సిబ్బంది అగ్నిమాపక వాహనంతో వచ్చి ఉద్యానవ నక్షత్రంలో చెలరేగిన మంటలను ఆర్పేశారు.అప్పటికే ఉద్యానవ క్షేత్రంలోని షెడ్ నెట్,మామిడి మొక్కలు,కొబ్బరి జామ చెట్లు పూర్తిగా కాలిపోయాయి.ఈ ప్రమాదంలో లక్షల రూపాయల నష్టం వాటిల్లి ఉంటుందని అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపారు.

# అంకాపూర్ సొసైటీలో లెక్కలు పక్కా

**పూర్తి వివరాలతో వెల్లడించిన మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి**



**ఆర్మూర్,జనవరి 20 (జనం సాక్షి) :** అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.30 లక్షలు అక్రమాలు జరిగినట్లు కొందరు చేసిన ఆరోపణలు అవాస్తవమని రుజువయ్యాయి. ఆర్మూర్ మండలం అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అధ్యక్షతన సోమవారం మహాజనసభ జరిగింది.గ్రామానికి చెందిన వినోద్ రెడ్డి అనే వ్యక్తి సొసైటీలో రూ. 30 లక్షల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నిరాహార దీక్ష చేపట్టారు.దీంతో మహాజన సభ నిర్వహించి గ్రామంలో పాత గోదాంను గతంలోని డిసిఓ సింహాచలం అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి రూ. 30 లక్షలకు విక్రయించినట్లు తెలిపారు. ఈ 30 లక్షలలో 21 లక్షలు మార్క్ ఫెడ్ కు చెల్లించినట్లు వివరించారు. మిగతా 11 లక్షలు రుణం తీసుకొని సొసైటీ భవనం నిర్మించినందున ఋణం చెల్లించామన్నారు.లక్ష రూపాయలు రెనివేషన్ కు ఉపయోగించినట్లు లెక్కలు చెప్పారు. గ్రామ కార్యదర్శి శ్యామ్ చెప్పిన లెక్కలను మహాజన సభలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రూ. 30 లక్షల లెక్కలు పక్కాగా ఉన్నాయని ఎలాంటి అక్రమాలు జరగలేదని కావాలని కొందరు దురుద్దేశంతో రాజకీయ ఒత్తిడితో ఆరోపణలు చేశారని గ్రామస్తులు చెప్పారు. అంకాపూర్ గ్రామ ఇమేజ్ ను దెబ్బతీయడానికి వినోద్ రెడ్డిని పావుగా ఉపయోగించుకొని ఆరోపణలు చేశారని చెప్పారు. మానిటరింగ్, క్లస్టర్ అధికారి స్వప్న మాట్లాడుతూ అంకాపూర్ సొసైటీలో అక్రమాలు జరిగినట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై విచారణ జరపగా పాత గోదాం విక్రయించగా వచ్చిన రూ. 30 లక్షలు మార్క్ ఫేడ్ కు, భవన నిర్మాణానికి రుణం చెల్లించినట్లు లెక్కలు ఉన్నాయని తెలిపారు. ఓచర్లు, రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి డిసిఒకు నివేదిక అందజేస్తానన్నారు.కొందరు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, వాస్తవాలు లేవన్నారు. డిసిఒ అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి గోదామును విక్రయించడం జరిగిందని ఎక్కడ అక్రమాలు జరగలేదన్నారు. ఈ మహాజన సమావేశంలో ఆడిటర్ రవీందర్ సింగ్, మాజీ సర్పంచ్లు కిషోర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ లు గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎంసి గంగారెడ్డి, సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గ్రామ ఇమేజ్, వ్యక్తిగతంగా దెబ్బతీయడానికే ఆరోపణలు**

అంకాపూర్ సొసైటీలో ఏలాంటి అక్రమాలు జరగలేదని మహాజన సభలో చూయించిన లెక్కలతో స్పష్టం అయిందని మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. కొందరు వ్యక్తులు వ్యక్తిగతంగా అప్రతిష్ట పాలు చేయడానికి కుట్ర పన్ని అవకతవకలు జరిగాయని ఆరోపిస్తే ప్రజల సమక్షంలో వాస్తవాలు తెలిశాయన్నారు. సొసైటీలో అక్రమాలు జరిగాయని చెప్పగానే సోమవారం లెక్కలు చూపిస్తానని చెప్పిన కావాలని అంకాపూర్ ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గా, మరోవైపు జాతీయస్థాయి ఇఫ్కో డైరెక్టర్ గా కొనసాగుతూ వివిధ పనులపై తరచూ ఢిల్లీకి వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర చైర్మన్ గా అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నందున రెండు నెలలు సమావేశం ఆలస్యమైందన్నారు. ఈ విషయాన్ని అందరూ సభ్యులు, రైతులు అర్థం చేసుకున్న కొందరు కావాలని దురుద్దేశంతో రాజకీయంగా వాడుకోవాలని తన ఇమేజ్ ను దెబ్బతీయడాన్ని గ్రామస్తులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. మరోమారు తప్పుడు ఆరోపణలు చేసి గ్రామ ఇమేజ్ ను దెబ్బతీయడానికి యత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు.



# క్రీడలు విద్యార్థుల్లో దేహదారుడ్యాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయి

**మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి) :** ఏబీవీపీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఖేలో భారత్ క్రీడోత్సవాలు సోమవారం సరస్వతి శిశు మందిర్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడోత్సవాలకు మండల విద్యాధికారి ఎల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల విద్యాధికారి ఎల్లయ్య జిల్లా ప్రముఖ్ బి. యన్. గిరి మాట్లాడుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వారిలో శారీరక దృఢత్వాన్ని ఏర్పరుస్తాయని, తద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఏబీవీపీ విద్యార్థులలో దేశభక్తిని, సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తుందని వ్యక్తి నిర్మాణం ద్వారా జాతి పునర్నిర్మాణం జరుగుతుందని, జ్ఞానం శీలం ఏకత ఆధారంగా వివేకానంద చూపిన మార్గంలో ఏబీవీపీ పని చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ స్వామి రెడ్డి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ప్రత్యూష,, మానస, అల్తాఫ్ వందన, సంజన, అర్చన, శివ, శశి, వరుణ్, మొదలైన వారి మొదలైన వారు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం




**సుల్తానాబాద్,జనవరి 20(జనంసాక్షి) :** స్వామి వివేకానంద 162 వ జయంతి వీక్లీ సెలబ్రేషన్ లో భాగంగా ఈరోజు నెహ్రూ యువ కేంద్రం పెద్దపెల్లి జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాణి ఇంటర్ అండ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీవాణి కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ యువజన వాలంటరీ రేషవేణి మహేష్ .ధీరజ్ పాల్గొని, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాస పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఓపెన్ చదరంగం పోటీల్లో విశాల్ ప్రతిభ




**ఎలిగేడు,జనవరి 20(జనంసాక్షి) :** ఈనెల 19,న ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఇండియా ఓపెన్ చదరంగం పోటీల్లో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ ఓపెన్ విభాగంలో 7 రౌండ్లకు గాను 5 రౌండ్లు గెలిచి ప్రతిభ చూపారు. ప్రతిభ చూపిన విశాల్ కు ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు వి సత్యనారాయణ రావు చేతుల మీదుగా నగదు బహుమతి ప్రశంసా పత్రము మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ నందకిషోర్ ,వెంకటగిరి, సీనియర్ కోచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభలకు విస్తృత ప్రచారం చేయాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి) :** ఈ నెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలపై జరిగే గ్రామ, వార్డు సభలకు సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల ఆమోదం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 535గ్రామసభలు, 80 మున్సిపల్ వార్డు సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన ముసాయిదా జాబితాలను ఆయా సభల్లో వివరించి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. పథకాలకు సంబంధించిన అంశాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ, వార్డు సమావేశాల్లో అభ్యంతరాలు, ఆక్షేపణలు, చేర్పుల పై వచ్చిన వాటిపై చర్చించాలని సూచించారు. ప్రతీ పథకానికి సంబంధించి ఒక రిజిస్టర్ ఏర్పాటుచేసి నమోదు చేయాలని అన్నారు. గ్రామ, వార్డు సమావేశాల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను స్వీకరించి ఆ తదుపరి విచారణ చేయడం జరుగుతుందని దరఖాస్తు దారులకు తెలియజేయాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని వివరంగా తెలియజేయాలని అన్నారు. పై నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను ఆయా మండల అధికారులకు పంపడం జరిగిందని, వాటిని డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు.

రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, అంగన్ వాడీ లను నియమించుకొని సహాయకులుగా విధులు అప్పగించాలని తెలిపారు.గ్రామ సభల అనంతరం రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను ప్రకటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.




## రూపురేఖలు మారనున్న సుల్తానాబాద్ గ్రంథాలయం

### ఇంటర్నెట్‌తో పాటు స్త్రీ, పురుషులకు సపరేట్ రీడింగ్ గదులు

### పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్,జనవరి 20(జనంసాక్షి) :** సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతట అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేరువేరు రీడింగ్ రూములు, నూతన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత బాధ్యులనుపిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాల్లో విజ్ఞాన బుక్ లతోపాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నయ్యగౌడ్ తెలిపారు నిరుద్యోగులు ,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. తన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో 118 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణి లో అర్జీలను సమర్పించడం జరిగిందని, అట్టి దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు 118 వచ్చాయన్నారు. ఈ ప్రజావాణీలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంపాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి, 20 (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఇంపాక్ట్ మొదటి రోజు కార్యక్రమం విజయవంతం అయింది.1000 కి పైగా కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఎస్సి,ఇంటర్ విద్యార్థులు లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ మోటివేటర్లు వజ్జ మహేందర్,నలిని,లాబిశెట్టి మహేష్,వజ్జ నవనీత విద్యార్థులకు అవగాహన ను కల్పించడం జరిగింది.జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని, కష్టపడితే ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులకు నమ్మకాన్ని కల్పించారు. ప్రణాళికాయుతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని,ఓటమికి కృంగిపోకూడదని దృఢ సంకల్పంతో ముందుకు వెళితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు లయన్ చిలువేరి మారుతికి కళాశాలల యాజమాన్యాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ ఎస్పీ సాయి చైతన్య విద్యార్థులకు డ్రగ్స్ వల్ల ఎదురయ్యే సమస్యలను తెలియజేసి ఎవరు కూడా డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అలాంటి తప్పుడు మార్గాలలో వెళ్లే వారికి చట్టపరంగా శిక్షలు పడుతాయని




తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మన్,కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్, లయన్ కైలాస్ భూపేష్,రీజియన్ చైర్మన్ విజయానంద్,ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్,లైన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి,క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్,నోడల్ అధికారి షేక్ సలాం,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,సదాశివరెడ్డి,సత్యనారాయణ, నవీన్, లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి



**సుల్తానాబాద్,జనవరి 20 (జనంసాక్షి) :** నవంబర్ 7 2024 కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలుర స్కేటింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల సంప్రీత్ ఏడవ తరగతి విద్యార్థి ఈనెల 21,22,23 తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలిపారు.పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయస్థాయి కి ఎంపిక కావాలని, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

# నిత్య జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి




**సుల్తానాబాద్,జనవరి 20(జనంసాక్షి) :** నిత్య జీవితంలో యువత, స్టూడెంట్స్ కు క్రీడలు ఒక భాగం కావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని దర్గా వీధిలో షేక్ చాంద్ పాషా స్మారకార్థం షేక్ బాబర్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి షటిల్ టోర్నమెంట్స్ ఆదివారం రాత్రి ముగిసాయి. ఇందులో విజేతలైన జట్టులకు బహుమతులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ దేహ దారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు క్రీడలు దోహదపడతాయని చెప్పారు. షేక్ చాంద్ పాషా స్మారకార్థం షేక్ బాబర్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలకు తనవంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ టోర్నమెంట్స్ లో విన్నర్ గా నిలిచిన గర్రెపల్లి జట్టుకు రూ.4,016, రన్నర్ సుల్తానాబాద్ జట్టుకు రూ.2016, మూడవ బహుమతి సుల్తానాబాద్ జట్టుకు షీల్డ్ లు, బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్ నిషాద్ రఫీక్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, డి.మధు, గోరే, పుచ్చు, సలీం, రఫీక్, అన్ను, కార్తీక్, నిర్వహణ కమిటీ ఇక్బాల్, నవీద్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మండలంలో గ్రామసభలు

## తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి



**సుల్తానాబాద్,జనవరి 20(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా నేటి నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులతో పాటు సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నారని తేదీ 21 నుండి 23 వరకు గ్రామసభలు కొనసాగుతాయని 21న ఉదయం 8:30 కు సుల్తానాబాద్, కనుకుల, గొల్లపల్లి, కాట్నపల్లి, రేగడి మద్దికుంట,11:30 కు కందునూరి పల్లి, రాముని పల్లి, నారాయణరావు పల్లి, గట్టేపల్లి, అల్లిపూర్,2:30 కు కదంబపూర్, దుబ్బపేట్, నీరు కుల్ల, మియాపూర్, 22 న ఉదయం 8:30 సుద్దాల, తొగర్రాయి, భూపతిపూర్, చిన్నబొంకూర్,11:30 కు మంచిరామి, తొగరిపల్లి, చిన్నకల్వల, 2:30 కు గర్రెపల్లి, పూసాల, నారాయణపూర్,23 న ఉదయం 8:30 కు బొంతకుంటపల్లి, కందునూరిపల్లి,11:30 కు నరసయ్య పల్లి, దేవునిపల్లి,2:30 కు సాంబయ్య పల్లి గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ప్రజలందరూ సకాలంలో హాజరవాలన్నారు. రేషన్ కార్డుల అర్హులు అనర్హుల జాబితాను చదివి వినిపిస్తామని గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ప్రస్తుతం రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని వివరించారు. గ్రామసభలలో వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తహసిల్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లో దరఖాస్తు చేసుకోవచ్చని దీనితోపాటు మీ సేవ ప్రజాసేవ లో దరఖాస్తు చేసుకునే వీలు ఉందన్నారు. ఇది నిరంతర ప్రక్రియని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం సుమారు 50 వెలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారికి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. సోమవారము ఆలయ అధికారులు గర్భాలయ ప్రవేశాన్ని రద్దు చేయడంతో భక్తులు లఘు దర్శనం చేసుకున్నారు.





# ఆకట్టుకున్న త్యాగరాజ ఉత్సవాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మూడవరోజు జరుగుతున్న త్యాగరాజ ఆరాధన ఉత్సవాలతో పులకించి పోయింది. సోమవారము వివిధ కళా రంగంలోని కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆలయ ఓపెన్ స్లాబ్ లో ఉదయం నుండి రాత్రి వరకు కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. నరసింహమూర్తి, ఎస్ భారతి, ఎం సుబ్రహ్మణ్య శర్మ గారి హరికథలు, శ్రీరామ్ బట్టర్ వైలెన్స్ సోలో కచేరి, వినాయకృష్ణ, సతీష్, మోహన కృష్ణ సంగీతకచేరిలు, అపర్ణ నృత్య ప్రదర్శనలు పలువురి ఆకట్టుకున్నాయి.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## ఎరవెల్లి ముత్యంరావు

**సుల్తానాబాద్,జనవరి 20(జనంసాక్షి) :** సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ ను సోమవారంసుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, ఈ మహాసభలకు సిపిఎం అఖిలభారత నాయకులు ప్రకాష్ కారత్, విజయ రాఘవన్, బృందా కారత్, బి.వి.రాఘవులు తదితరులు హాజరవుతారని, ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారని, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాలని నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. విద్యా, వైద్యం పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందకుండా కుట్రలు చేస్తుందని అన్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యతో దేశం అతలాకుతలం అవుతుంటే “ఒకే దేశం ఒకే ఎన్నిక” పేరుతో ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా దాటవేసే ధోరణిలో అనుసరిస్తుందని, ఎన్నికల సందర్భంగా వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు,విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాండ్ర అంజయ్య, పాక మహేష్,మాతంగి రాజమల్లు, ఆరెపల్లి సురేష్, మహంకాళి మల్లేష్, రాజమౌళి, శ్రీనివాస్, చిలుముల రామ్మూర్తి, మధు, సుమన్ నర్సింగం,తదితరులు పాల్గొన్నారు.







# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం ఆర్ అండ్ ఆర్ కాలనీలోనీ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నుండి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రికార్డ్ స్థాయిలో ర్యాంకులు సాధించి మండలానికి ఆదర్శంగా నిలవాలన్నారు.పదవ తరగతి పరీక్షల నిమిత్తం ప్రత్యేక తరగతులు ఉండడంతో విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకే పాఠశాలకు వస్తున్న క్రమంలో వారికి ఉదయం అల్పాహారం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారని తెలిపారు. దీనిపై స్పందించి సోమవారం విద్యార్థులకు అల్పాహారం అందజేశామన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటినుండే కష్టపడాలని, పదవ తరగతి ఫలితాల్లో ర్యాంక్ సాధిస్తే ఉన్నతమైన కళాశాలలో సీటు లభించి ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, అనుపురం ప్రభుత్వ పాఠశాల మండలానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విటల్ , బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,సందీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ

**కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా సోమవారం రోజు కరీంనగర్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ లోని ఆర్టిఓ కార్యాలయంలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ముఖ్య అతిథి గా తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ ఆర్టీ ఓ కార్యాలయంలో వాహన దారులకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసిన డిటి ఓ శ్రీకాంత్ చక్రవర్తి ని ప్రభుత్వం తరపున

**తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్**




అభినందించారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయని ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్ట కల్గుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుంది అన్నారు. ఆర్టి ఎ నియమ నిబంధనలు పాటిస్తూ.. బాధ్యతాయుతంగా వ్యవరించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన దారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో డిటి ఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవి కుమార్, ఎఎం విఐ హరిత, ఆర్టి ఓ ధికారులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు

**ముస్తాబాద్ జనవరి 20 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండలం లో ఈనెల 21న లబ్ధిదారుల ఎంపికపై మొర్రాపూర్, సేవాలాల్ తండా, రామలక్ష్మణుల పల్లె, చికోడు, రామిరెడ్డి పల్లె, మద్దికుంట, 22న మోహిని కుంట, తెర్లుమద్ది, ఆవునూరు, గూడూరు, కొండాపూర్, బంధనకల్, 23న పోతుగల్, ముస్తాబాద్, నామాపూర్, మొర్రాయిపల్లి, వెంకట్రావుపల్లి, 24న గన్నవాని పల్లె తుర్కపల్లి గూడెం, గోపాల్ పల్లె, గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించనున్నట్లుగా సోమవారము తాసిల్దార్ సురేష్ ప్రకటనలో తెలిపారు. మండలంలో కోళ్ల ఫారాలు , రైస్ మిల్లులు , పెట్రోల్ పంపులు, వ్యవసాయ భూముల్లో నిర్మించుకున్న, వ్యవసాయ భూములకు రైతుబంధు తీసుకొనటువంటి రైతులు అట్టి భూములను రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని రైతులకు సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బీరయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, భూమేష్, ఆర్ ఐ రఘు, సర్వే అధికారి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# నేటి నుండి గ్రామసభలు

**శంకరపట్నం జనవరి 20 జనంసాక్షి:** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని గ్రామాలలో ఈనెల 21 నుండి 24 వరకు అధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న చింతగుట్ట, తాడికల్, అంబాల్ పూర్, కొత్తగట్టు, కరీంపేట, లింగాపూర్, గద్దపాక, కాచాపూర్ లలో, 22న ధర్మారం, కన్నాపూర్, గొల్లపల్లి, మక్త, చింతలపల్లి, కేశవపట్నం, కల్వల, ఆముదాలపల్లి, 23న అరకండ్ల, ఎర్రడపల్లి, ముత్తారం, వంకాయ గూడెం, మొలంగూర్, మెట్‌పల్లి, రాజాపూర్, 24న ఇప్పలపల్లి, గుడాటిపల్లి, నల్ల వెంకయ్యపల్లి, అంబేద్కర్ నగర్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకై అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా మారం శ్రీనివాస్



**ముత్తారం జనవరి 20(జనంసాక్షి) :** ముత్తారం మండల నూతన బీజేపీ మండల అధ్యక్షుడుగా మారం శ్రీనివాస్ రెడ్డి నియామస్తూ బిజెపి రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు జరిచేసింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్ష ఎన్నిక కోసం సహకరించి ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన మండలం లోని అన్ని గ్రామాల సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇకనుండి రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి రాబోయే గ్రామస్థాయి స్థానిక సంస్థల ఎన్నికలకు మండలంలో అత్యధిక సీట్లు గెలిపించే విధంగా కృషి చేస్తానని, బిజెపి పార్టీని బలోపితం చేస్తానని అందరిని కలుపుకుపోతానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : ఎస్సై శ్రీకాంత్




**గంభీరావుపేట జనవరి 20 (జనం సాక్షి) :** గంభీరావుపేట మండలంలో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, వాహనం నడిపే సమయంలో సీటు బెల్ట్ పెట్టుకోవాలి, మద్యం సేవించి వాహనాలు నడిపించరాదు, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు, వాహనాలు నడిపే టైంలో ఫోను మాట్లాడరాదు, బైక్పై ముగ్గురు ప్రయాణించరాదు, పరిమితి మించి, వేగంతో పోరాదు, రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదని, ప్రజలకు అవగాహన సదస్సు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై తో పాటు వారి సిబ్బంది, మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల డిపో మేనేజర్‌కు వినతి



**గంభీరావుపేట జనవరి 20 (జనం సాక్షి):** సోమవారం రోజు గంభీరావుపేట మండలంలోని నాగంపేట ప్రజలు సిరిసిల్ల డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. సిరిసిల్ల జిల్లా బస్సు డిపో మేనేజర్ ప్రకాష్ రావు ,సిరిసిల్ల నుండి గంభీరావుపేట మీదుగా రామాయంపేట వరకు నడుస్తున్న బస్సును నాగం పేట మీదుగా నడపాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.. డి ఎం ని కలిసిన వారులో నాగంపేట నాగభూషణం, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు యెల్లె బాలకృష్ణ, నాగంపేట కాంగ్రెస్ నాయకులు గద్దల గణేష్, బిట్ల దేవరాజు, ప్రజలు అందజేశారు.

## మాజీ జడ్పిటిసి కోడి అంతయ్యను పరామర్శించిన బోయినపల్లి వినోద్ కుమార్



**తంగళ్ళపల్లి జనవరి 20(జనం సాక్షి) :** కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ మాజీ జడ్పిటిసి కోడి అంతయ్యను తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించినట్లు వెల్లడించారు.ఆయన వెంట మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమా,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, సిరిసిల్ల ఫాక్స్ చైర్మన్ బండి దేవదాస్, నేరెళ్ల ఫాక్స్ చైర్మన్ భాస్కర్ గౌడ్, తదితరులున్నారు.

# నేటి నుండి 24 వరకు గ్రామసభలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల కొరకు నేటి నుండి ఈ నెల 24 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో గ్రామ సభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహిస్తునట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలలో కొత్త రేషన్ కార్డులు,పాత రేషన్ కార్డులలో మార్పులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తులను సంబంధిత అధికారులు తీసుకుంటారన్నారు. ఆయా గ్రామాల్లోని, వార్డులోని ప్రజలు తమకు సూచించిన తేదీ రోజు హాజరై మీ దరఖాస్తులు పెట్టుకోవచ్చున్నారు.

# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం విలాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి) :** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ గా గడ్డం విలాస్ రెడ్డి సోమవారం రోజు పదవీ భాధ్యతలు స్వీకరించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ కె.లక్ష్మి కిరణ్ హాజరై పదవీ బాద్యతలు గడ్డం విలాస్ రెడ్డి కి అప్పగించినారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ...సహకార అర్బన్ బ్యాంక్ ను అభివృద్ధి చేయుటకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లకు కాంగ్రెస్ పెద్దలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో బ్యాంక్ కమిటీ సభ్యులు ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి కృష్ణ, సందీప్, మూల లక్ష్మి, విద్యాసాగర్, లక్ష్మణ్ రాజు, సేమీయొద్దీన్, మంగి రవి, నాగుల సతీష్, మార్క రాజు, పి.సి.సి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, బ్యాంక్ సీనియర్ సభ్యులు, పురప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హాజరయి గడ్డం విలాస్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

## పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**మల్లాపూర్, జనవరి20(జనంసాక్షి) :** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఆరే రాజేందర్, సట్ట శ్రీనివాస్, అడ్వాలా మల్లారెడ్డి, మైలారపు బాలయ్య, బోయిని ఆశన్న, కుమ్మరి భూమన్న, గూండ్ల ఆశన్న, దాసరి నడపన్న, నర్సయ్య, వినోద్, బొల్లె శివయ్య ల కుటుంబంతో పాటు మండలంలోని సిరిపూర్, కుస్థాపూర్, గొర్రెపల్లి, మల్లాపూర్ గ్రామంలో ఇటీవలే మృతి చెందిన పలువురి కుటుంబాలని ఇంటికెళ్లి పరామర్శించి ఆయా కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఏనుగు రాంరెడ్డి, గౌరు నాగేష్, బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బైరి రాకేష్ యాదవ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ



**శంకరపట్నం జనవరి 20 జనంసాక్షి:** శంకరపట్నం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం పక్కన ఇందిరమ్మ ఇల్లు (మోడల్ హౌస్) నిర్మాణానికి అధికారులు కాంగ్రెస్ నాయకులు స్థల పరిశీలన నిర్వహించారు. గ్రామాల్లో పేదల ఇంటి నిర్మాణానికి విడతల వారీగా ప్రభుత్వం రూ. 5 లక్షల అందించనుండగా, దానికి నిదర్శనంగా మండల కేంద్రంలో ఈ మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టనున్నట్లు టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బత్తుల భాస్కర్, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ లు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఎంపీఓ ప్రభాకర్, గృహ నిర్మాణ డిఈ వెంకటరమణ, ఏఈ మహమ్మద్ అలీ పాల్గొన్నారు.



## నిరుపేద మృతుని కుటుంబానికి రూ. లక్షా 18వేల ఆర్థిక సాయం

**హుజూరాబాద్, జనవరి 20 ( జనం సాక్షి) :** ఓ నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు హుజూరాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు. హుజరాబాద్ పట్టణానికి చెందిన మాడ మహేందర్ నిరుపేద వైశ్యుడు అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మహేందర్ కుటుంబ పరిస్థితిని చూసి మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ సూచన మేరకు ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్, కార్యదర్శి నూక శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు దాతల సహకారంతో దహన సంస్కారాలు, ఖర్చుల నిమిత్తం రూ. లక్షా 18వేల రూపాయలను విరాళాలు సేకరించి సోమవారం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాసక్కు, ఆర్య వైశ్య సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి రేణికుంట్ల సురేష్, పాల కృష్ణమూర్తి, చందా విద్యాసాగర్, భూపతి లచ్చన్న, అయిత సురేందర్, అప్పన రమేష్, చందా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు.. విద్యార్థులతో అవగాహన ర్యాలీ




**ముస్తాబాద్ జనవరి 20 (జనం సాక్షి) :** రోడ్డు భద్రత మాసాన్ని పురస్కరించుకొని హెల్మెట్ వినియోగంపై అవగాహనకై, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ, ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్ఐ సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అవగాహనా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ టూవీలర్ వాహనాదారు హెల్మెట్ ధరించి వాహనం నెమ్మదిగా వెళ్లాలి గుడ్ మార్నింగ్ తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వద్దు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు చూసి ఇచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## లబ్దిదారుల ఎంపికకు గ్రామసభలు



**చిగురుమామిడి, జనవరి 20(జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇచ్చే పన్నెండు వేల రూపాయల పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో బాసం మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల పేర్లు రాకపోతే ఈ గ్రామ సభలలో అధికారులు సంప్రదించాలని ఆయన కోరారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనానికి సుడా చైర్మెన్‌ను ఆహ్వానించిన కోడూరి మహేందర్ గౌడ్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) :** సోమవారం రోజు సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనానికి సాదరంగా ఆహ్వానించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఇన్చార్జి కోడూరి మహేందర్ గౌడ్. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారి దర్శనానికి తప్పకుండా వస్తానని తెలిపారు.

# కేటీఆర్‌పై ఆరోపణలు చేయడం సరికాదు

### దేశాయి పల్లె భూ కబ్జాలపై బహిరంగ చర్చకు సిద్ధం

### కాంగ్రెస్ నాయకులవి కుట్రపూరితమైన ఆరోపణలు

### బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మాట్ల మధు



**తంగళ్ళపల్లి జనవరి 20 (జనం సాక్షి) :** కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో బుద్ధి మందగించి మాట్లాడుతున్నారని తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు నిర్వహించిన పత్రిక సమావేశంలో అన్నారు. నేనే రాజు, నేనే మంత్రి అన్నసందంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్న ఆగడాలకు అంతులేకుండా పోయిందని తెలిపారు. దేశ పల్లె గ్రామ శివారులో బిఆర్ఎస్ నేతలు భూ కబ్జాలకు పాల్పడ్డారని అనడం పూర్తిగా అవాస్తవమని అవి 1982లో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పట్టాలు అని కూడా తెలియకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. పని కట్టుకొని సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ ను బదనాం చేసే కుట్రలు చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు దేశాయిపల్లెకు వస్తే తప్పు ఎవరిదో ప్రజా సమక్షంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు కూడా ప్రభుత్వ భూములు ఉన్నాయని వారందరి చిట్టా అతి త్వరలో బయటపెడతామని వెల్లడించారు. సిరిసిల్ల కాంగ్రెస్ నాయకుడు తంగళ్ళపల్లి మానేరు వాగును ఆనుకొని రైస్ మిల్లు కట్టిన విషయం మర్చిపోయారా అని గుర్తు చేశారు. భూ కబ్జా విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్న విడిచిపెట్టమని ప్రగల్భాలు పలికిన కేకే మహేందర్ రెడ్డి ఇలాంటివి ఆయనకు కనబడతలేవా అని ప్రశ్నించారు. కేటీఆర్ పై కుట్రపూరితంగా ఆరోపణలు చేయడం సరికాదని,నిన్నటి రోజు కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కన్సల్టెన్సీలో రేషన్ షాపుల మంజూరు, భూముల వ్యవహారంలో తలదూరుస్తూ వసూళ్ల పర్వానికి కాంగ్రెస్ నాయకులు తెర లేపారని ఆరోపించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి మరోసారి పోటీ చేయనని ఆలోచించి బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. కేటీఆర్ తో పనులు చేయించుకొని లబ్ధి పొందిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు కేటీఆర్ ను విమర్శించడం సిగ్గుచేటని మరొకసారి కేటీఆర్ పై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ రమేష్, సిల్వర్ చిరంజీవి, అవధూత మహేందర్, కురుమ రాజయ్య, గుండు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై దాడులు హేయమైన చర్య

### ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

### లక్కారం పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన పిఆర్టియు నాయకులు

**ముత్తారం జనవరి 20(జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తొక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కంబాలపల్లి రాములు పై కొందరు వ్యక్తులు పాఠశాలకు వచ్చి విచక్షణ రహితంగా దాడికి పాల్పడడాన్ని ముత్తారం మండల పి ఆర్ టి యు శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంఘ సభ్యులతో కలసి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి చేత విద్యార్థి కాళ్లు మొక్కించడం అనేది సభ్య సమాజం తలదించుకొని, సిగ్గుపడే చర్యగా ఉన్నదన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాములు విద్యార్థులను సాయంత్రం పీరియడ్లో బయట కూర్చోబెట్టుకొని గణిత ఎక్కాలు చదివిస్తూ నేర్పిస్తున్న క్రమంలో అనుకోకుండా స్వామి మాల వేసుకొని ఉన్న విద్యార్థికి మోకాలు తగలడం జరిగింది. దీనిని బయట వ్యక్తులు గుంపుగా పాఠశాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుల పైన విచక్షణ రహితంగా దాడి చేయడం, దుస్తులను చింపివేయడం, అడ్డు వచ్చిన సహోపాధ్యాయులను దేహశుద్ధి చేస్తామని బెదిరింపులకు గురి చేయడం అన్యాయమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పి ఆర్టియు డిమాండ్ చేస్తున్నదాన్నారు . ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమాజం కూడా ఆలోచించాలని కోరుతున్నాము.దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దాడిని నిరసిస్తూ సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు సంఘం నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పద్మానగర్ సమీకృత మార్కెట్‌కు ముగిసిన లక్కీడ్రా

### కళాభారతి ఆడిటోరియం లో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆద్వక్షతన 193 స్టాల్స్ కు లక్కీ డ్రా

### లక్కీ డ్రాకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ యాదగిరి సునీల్ రావు

### రిజర్వేషన్, కెటగిరి ప్రకారం లక్కీ డ్రా తీసి దుకాణాలను కేటాయింపు : కమీషనర్

### 23న పద్మానగర్ సమీకృత మార్కెట్ ప్రారంభం చేస్తాం : స్టాల్స్ వ్యాపారులకు అప్పగిస్తాం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) :** అన్ని రకాల సౌకర్యాలతో మాడ్రన్ గా తీర్చిదిద్దిన పద్మానగర్ సమీకృత మార్కెట్ ను 23 వ తేదీన ప్రారంభం చేసి వ్యాపారులకు స్టాల్స్ అప్పగిస్తామని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి ఆడిటోరియం లో పద్మానగర్ సమీకృత మార్కెట్ స్టాల్స్ కు లక్కి డ్రా ప్రశాంతంగా ముగిసింది. శాఖహారం, మాంసాహారం, పూలు, పండ్లు కలుపుకొని మొత్తం 193 స్టాల్స్ కు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధ్యక్షతన రిజర్వేషన్ కెటగిరి ప్రకారం లక్కి డ్రా నిర్వహించడం జరిగింది. ఈ లక్కి డ్రా లో నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్టాల్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిని మేయర్ యాదగిరి సునీల్ రావు తన చేతుల మీదుగా డ్రా తీసి స్టాల్స్ నెంబర్లను కేటాయించారు. లక్కి డ్రాలో 114 కూరగాయలు, 12 పండ్లు, 12 పూలు, 26 మాంసం స్టాల్స్ తో పాటు 22 షటర్స్ ను వ్యాపారులకు కేటాయించారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ...నగరపాలక సంస్థ ద్వారా సుచి శుభ్రతలో కూడిన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలనే సంకల్పంతో పద్మానగర్ సమీకృత మార్కెట్ ను నిర్మాణం చేశామన్నారు. మొత్తం 193 మంది వ్యాపారులు అమ్మకాలు చేస్కునేలా వేరు వేరుగా స్టాల్స్, షట్టర్లు నిర్మాణం చేసి... పలు రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. మార్కెట్ స్టాల్స్ ను లక్కి డ్రా ప్రక్రియ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులకు నెంబర్లను కేటాయించామని తెలిపారు. రిజర్వేషన్, జనరల్ కెటగిరి నగరపాలక సంస్థ కండీషన్స్ ప్రకారం లబ్ధిదారులకు స్టాల్స్, షట్టర్లను కేటాయించామని తెలిపారు. కేటాయించిన స్టాల్స్ ను పొందిన వ్యాపారులు 3 నెలల అడ్వాన్స్ ముందుగానే చెల్లించి 5 సంవత్సరాలకు అగ్రిమెంట్ చేస్కోవాలని అన్నారు. అగ్రిమెంట్ చేస్కోనియడల వారికి కేటాయించిన షాపును రద్దు చేసి వేరే వారికి కేటాయింపు చేయడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ ను 23 న ప్రారంభం చేసి ఆరోజే స్టాల్స్ పొందిన వ్యాపారులకు కేటాయింపు చేస్తామని తెలిపారు. షాపు పొందిన వారు ఇతరులకు లీజు లాంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారి షాపును రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ లక్కి డ్రా ప్రక్రియ లో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో సునీల్, ఆర్ ఐ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై దౌర్జన్యం చేస్తున్నారు

**బండలింగంపల్లి గ్రామదళితుల ర్యాలీ.. నిరసన**




**ఎల్లారెడ్డిపేట, జనవరి 20, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలోని 278, 262, 253 సర్వే నెంబర్‌కు సంబంధించినటువంటి భూములు దాదాపు 80 ఏళ్ల నుండి కాస్తూ కబ్జాలో ఉంటున్న మాదిగ కులస్తులను దౌర్జన్యంగా బండలింగంపల్లిలో ఉన్నటువంటి రెడ్డి కులాలు వ్యక్తిగత కుట్రపూరితమైనటువంటి కక్ష సాధింపు చర్యలకు దిగుతూ మాకు సంబంధించిన భూమిని ఐకెపి కోసం, సబ్ స్టేషన్ కోసం అవసరాలకు కేటాయించాలని కోరుతూ దౌర్జన్యం చేస్తున్నారని సోమవారం ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కొన్ని సంవత్సరాల క్రితమే సబ్ స్టేషన్ కోసం కొనుగోలు చేయడం జరిగిందని అలాగే 250 సర్వే నెంబర్లు దాదాపు 4 ఎకరాల 21 గుంటల భూమిని వరి ధాన్యం అరబెట్టుకోవడం కోసం ఐకెపి సెంటర్ కోసం కేటాయించడం జరిగిందని అందులోనే కేసీఆర్ ప్రాంగణం, నర్సరీ కూడా 1.3 గుంటలలో నిర్మించడం జరిగిందన్నారు. రాములవారి గుడి వద్ద 2000 టన్నుల వరి ధాన్యం నిలువ చేసే సామర్థ్యం గల గోదాము నిర్మించడం జరిగిందని, దాని చుట్టు ప్రక్కనల దాదాపు 10 ఎకరాల భూమి కూడా ఉందని దాన్ని చదును చేసి కొంతమంది రెడ్డి కులస్తులు ఆరబెట్టుకొని దాన్ని కబ్జా చేయడం జరిగిందన్నారు. ఇవన్ని ఉండి కూడా కుట్రపూరితంగా మా మాదిగ కులస్తులకు సంబంధించిన టువంటి 262 సర్వే నెంబర్లు ఉన్నటువంటి 12 ఎకరాల భూమిని ఐకెపి సెంటర్ కోసం కేటాయించాలని తప్పుడు ప్రచారం చేస్తూ వేదిస్తున్నారన్నారు. అలాగే బండలింగంపల్లి బైపాస్ త్రోవకు ఉన్నటువంటి 3%-%20 ఎకరాల భూమిని కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన భూమిని ఇప్పటికి రెడ్డి కులస్తులు పంటలు పండిరచుకుంటూ దౌర్జన్యంగా వాడుకుంటు కుట్రపూరితంగా మాదిగ కులస్తుల 100 కుటుంబాల పైన రెడ్డి కులాలు, వారికి అనుచరులుగా ఉన్నటువంటి వివిధ కుల సంఘాలతో కక్ష సాధింపు చర్యలకు ప్పాడుతున్నారు ఆరోపించారు. కానీ 1986 సంవత్సరం అప్పటి ఐఎస్ రాజీవ్‌శర్మ కలెక్టర్ ఇచ్చిన జీవో 14061958 జీవోను అనుసరించి మాకు 408/1986 మాకు భూముల పట్టాలు ఇవ్వడం జరిగింది. తహశీల్దార్ మాకు పట్టా హక్కు పత్రాలను ఫైల్ నెంబర్ బి/77/1986 సంవత్సరం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులకు భూములపై మాకున్నటువంటి ఆధారాలను సమర్పించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా బండలింగంపల్లి రెడ్డి కులాలు మా దళితులపై దౌర్జన్యాన్ని ఆపాలని, మాకు మా తాతలు, తండ్రులు సంపాదించినటువంటి ఆ భూములు మాకే ఆధారం కాట్టి ఇప్పటికైన ప్రభుత్వం త్వరగా స్పందించి మాకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

## ఘనంగా కౌన్సిలర్ తిరుమల్ రెడ్డి కుమారుడు రిక్కి జన్మదిన వేడుకలు

**ప్రభుత్వాస్పత్రి ఆవరణలో అన్నదానం**



**హుజూరాబాద్, జవనరి 20 ( జనం సాక్షి) :** పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ ప్రతాప తిరుమల్ రెడ్డి కుమారుడు శ్రీచరణ్ (రిక్కి) జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నాడు. పలువురు ప్రజాప్రతినిధులు, తిరుమల్ రెడ్డి స్నేహితులు రిక్కికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. రిక్కి జన్మదినం సందర్భంగా ప్రభుత్వాస్పత్రి ఆవరణలో సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు రిక్కిని అభినందిస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, తన తండ్రిని ఆదర్శంగా తీసుకొని ఇలాగే సామాజిక కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప రాజు, ప్రతాప శ్రీనివాస్, వేణు, సుధాకర్, మనోహర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారి



**ఎల్లారెడ్డిపేట, జనవరి 20, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్ పేటలో గల మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుల ఫోటోలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి కృష్ణహరి పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల పేరిట వారి ఫోటోలతో సహా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషమని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. పాఠశాలలో 108 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ సంఖ్యను మరింత పెంచితే మరో ఉపాధ్యాయ పోస్టు మంజూరు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భట్టారి సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు తుమ్మనపల్లి నరేష్, పంపరి రజిత, మిట్టపెల్లి ప్రశాంత్ కుమార్, విద్యార్థుల తల్లులు, నాగలక్ష్మి, విద్యా వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి



**ఎల్లారెడ్డిపేట, జనవరి 20, (జనంసాక్షి) :** అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి చేస్తుందని సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి దీర్ఘకాళిక రుణాలకు సంబంధించిన రైతులకు 22,00,000 రూపాయలు చెక్కులను అందించారు. నారాయణపూర్, బొప్పాపూర్, సింగారం గ్రామాలకు చెందిన రైతులకు రుణాలు మంజూరు కాగా అట్టి చెక్కులను అందించారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాళిక రుణాలను పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణి చేయటం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే వ్యవసాయంతో పాటు దాని అనుబంధలైన డైరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ళ పెంపకం, బోరు మోటర్, పైప్ లైన్, ల్యాండ్ డేవలప్మెంట్, కర్మమిత్ర, ట్రాక్టర్, హర్వేస్టర్‌లకు సహకార సంఘాలకు ఇచ్చే దీర్ఘకాళిక రుణాలు వాడుకొని రైతులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంపై దేవాదాయ శాఖ నిర్లక్ష్యం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**



**వేములవాడ(జనంసాక్షి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సిబ్బంది కొరతతో భక్తులకు తీవ్రమైన అసౌకర్యము కలుగుతున్నా దేవాలయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలో భాగంగా రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల బదిలీలు చేపట్టింది, ఈ నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో పనిచేస్తున్న యాదగిరిగుట్ట నుండి బదిలీపై వచ్చిన ఏఈఓ రమేష్ బాబు, పర్యవేక్షకులు శ్రీలత, రాజన్ బాబులు ఇతర కారణాల వలన యాదాద్రి ఆలయానికి డిప్యూటీషన్ పై బదిలీ చేయించుకొని అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంకా మరికొందరు ఉద్యోగులు డిప్యూటేషన్ పద్ధతిన ఇతరత్రా ఆలయాల్లో పనిచేస్తున్న సందర్భంగా రాజన్న ఆలయంలో సిబ్బంది కొరతతో తోటి ఉద్యోగుల మీద పని భారం పడుతోందని, దీని వల్ల భక్తులకు మెరుగైన సేవ చేయలేని పరిస్థితులు ఏర్పడిందని రాబోవు శివరాత్రి మహా జాతర సమీపిస్తున్నందున భక్తుల సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దేవాదాయ శాఖ వారు ఈ డిప్యూటీషన్ లను రద్దు పరచి రాజన్న ఆలయనికి బదిలీ చేసి భక్తులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చూడాలని కోరారు.

## టీఎన్జీవోల సంఘ కరీంనగర్ జిల్లా డైరీ 2025 ఆవిష్కరణ

**ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం**



**కరీంనగర్ బ్యూరో, 20 (జనంసాక్షి) :** స్థానిక టీఎన్జీవోల సంఘ సోమవారం రోజు టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావుల ఆద్వర్యంలో ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంతో పాటు టీఎన్జీవోల సంఘం 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫూల్ దేశాయి, ఎసి ఎండోమెంట్స్ సుప్రీయా, టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఏం ముజీబ్ హుస్సేనీ, ఇతర రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభించడం జరిగింది. వేద పండితుల ఆశీర్వచనంతో ముఖ్య అతిథులను ఎదురుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా 2025 డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలపై సానుకూలంగా స్పందించి తదనుగుణంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు మాట్లాడుతూ... ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి కార్యాచరణ రూపొందించి సరైన సమయంలో ప్రభుత్వాన్ని కోరి అట్టి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా డైరీ ఆవిష్కరణకు విచ్చేసినటువంటి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల సంఘం జిల్లా నాయకులు, పట్టణ సంఘం నాయకులు, డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు ఓలు కిషన్, కార్యదర్శి నాగరాజు, రామస్వామి, శంకర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, కార్యదర్శి సత్యనారాయణ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్, కార్యదర్శి అమరేందర్, మహిళ నాయకులు శారద, సునీత, హరిప్రియ, లత, సరిత, పెన్షనర్ల సంఘ తదితరులు పాల్గొన్నారు.

# 22న పెద్దపల్లిలో మందకృష్ణ సదస్సు




**పెద్దపల్లి,జనవరి 20(జనంసాక్షి) :** ఈ నెల 22న పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, జిల్లా అధ్యక్షులు మంథని చందు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లిలో లక్ష డప్పులు, లక్షా గొంతులతో హైదరాబాద్లో నిర్వహించే సదస్సు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. మంద కృష్ణ హాజరయ్యే సమావేశానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, తాండ్ర శ్రీనివాస్ ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి కల్వల మల్లేష్, మండల కో ఇంచార్జీ అరికిళ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ



**యైటింక్లయిన్ కాలని జనవరి 20 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి పడి పూజ చేశారు. ముందుగా ఆలయంలోని మూలవిరాట్, గణపతి, నాగరాజుస్వామి, మాలికాపురోత్తమ, సుబ్రమణ్యస్వామిలకు ఆలయ ప్రధాన గురుస్వామి అద్దంకి సారంగాచారీ, అర్చకులు దేవ్ ప్రకాష్ పాండేలు అభిషేకాలు నిర్వహించి పలు ప్రత్యేక పూజలు నిర్వహించి పదునెట్టాంబడి మెట్ల పూజను భజన మండలి వారి భక్తిపాటలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప పాటలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఆనంతరం 18మెట్లపై దీపారాధన చేసి హరిహరసానంతో ముగించారు. ఆనంతరం భక్తులు హారతి తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్రెడ్డిలక్ష్మి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



### అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి,జనవరి 20(జనంసాక్షి) :** జిల్లాలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు.

గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి తహసిల్దార్ తో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్ సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 కార్యక్రమాల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ కొరకు వేడుకల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,జనవరి 20(జనంసాక్షి) :** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటిన 'సరస్వతి' విద్యార్థి



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. 46వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించగా కరీంనగర్ జట్టు విజయకేతనం ఎగురవేసి గోల్డ్ మెడల్ సాధించింది. కరీంనగర్ జట్టు తరఫున ప్రాతినిథ్యం వహించిన అక్షిత్ మెరుగైన ఆటతీరుతో జట్టు గెలుపునకు దోహదపడ్డాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన అక్షిత్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయికృష్ణ, టీచర్స్ అభినందించారు.

# మానసి వికలాంగులకు అన్నదానం చేసిన దంపతులు



**సుల్తానాబాద్,జనవరి 20 (జనంసాక్షి) :** పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో సోమవారం వనజ వెంకటరమణ దంపతులు అన్నదానం చేశారు.వెంకటరమణ వనజా దంపతుల కుమార్తె స్రవంతి నాగేంద్రబాబుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.ఇలా ప్రతి ఒక్కరు తమ పెళ్లిరోజు, పుట్టినరోజు సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు. కందునూరి కుమార్, భాగ్యలక్ష్మి, సదయ్య ,సతీష్, శ్రీను, గజ బింకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించాలి

### ఖని టూటౌన్ ఎస్సై సురేష్



**యైటింక్లయిన్ కాలని జనవరి 20 (జనంసాక్షి) :** ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని గోదావరిఖని టూటౌన్ ఎస్సై సురేష్ డ్రైవర్లకు సూచించారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం గోదావరిఖని టూ టౌన్ ఎస్సై సురేష్, సిబ్బంది పిసి ముదుగంటికనకయ్య, రవికుమార్ కలిసి షిర్కే బస్టాండ్ వద్ద ఆటో, వివిధ వాహనదారులకు, యువకులకు, వ్యాపారస్తులకు, ప్రజలకు, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, తేరుకోలేని క్షోభకు గురి చేస్తుందన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన పేపర్లుతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.